“ఎవర్నువ్వు?” కూడదీసుకుంటూ అడిగింది.

“నేనే తులసీ! జరిగిందంతా తర్వాత చెప్తాను- ముఖానికి ప్లాస్టిక్ సర్జరీ చేయటం వల్ల రూపం ఇలా మారింది. అంతే.”

“నేన్నమ్మను” అతనిని వదిలించుకుని దూరంగా జరిగిందామె.

“తులసీ! ఇన్ని రోజుల నరకం తర్వాత మనం కలుసుకున్నాం. ఇప్పుడేమీ ఆర్గ్యూ చేయకు! ముందు నన్ను నమ్ము, నేనే సురేష్‌ని. ది గ్రేట్ ఓల్డ్ లవర్” దగ్గరకు నడుస్తూ అన్నాడు.

“దూరంగా వుండు. లేకపోతే కేకలేస్తాను” బెదిరించిందామె.

సురేష్ నిలబడిపోయాడు.

ఆమె కేకలేస్తే రెండోసారి జరిగే అనుభవం భరించే శక్తి తనకూ లేదు. కానీ ఆమెకు దూరంగా నిలబడే శక్తి కూడా తనకి లేదు.

తామిద్దరి మధ్యా ఏర్పాడ్డ దూరాన్ని తగ్గించే శక్తి ఒక్క సెక్స్‌కి మాత్రమే వుంది.

శరవేగంతో ఆలోచనలు పరిగెడుతున్నాయి.

హఠాత్తుగా తట్టిందతనికి... తులసిని ఎలా నమ్మించాలో.

మరుక్షణం ఆమెను రాక్షసబలంతో మంచం మీదకు లాగి మీద పడిపోయాడు అతను.

తులసి తప్పించుకోడానికి విశ్వప్రయత్నం చేస్తోంది. అరవకుండా అదుముతున్న అతని పెదాల నుంచి ఎలా తప్పించుకోవాలో అర్థం కావటంలేదామెకి.

కొద్దిక్షణాల ప్రతిఘటన తరువాత ఆమె క్రమేపీ లోపడిపోయే క్షణంలో అతని చేయి పాములా పాకింది ఆమె శరీరపు అంచుల్లోకి. ఆమె నిర్ఘాంతపోయింది ముందు. కొద్ది క్షణాల తర్వాత అప్పుడు అర్థమయిందామెకి ఆమె ముఖంలో వెయ్యి మెగావాట్ల కాంతి.

పెదాల మీద వెన్నెల లాంటి చిరునవ్వు.

“యూసిల్లీ ఫెలో” ఉప్పొంగే ఆనందంతో అంది.

ఆ సిల్లీ పని సురేష్ తప్పితే యింకెవరూ చేయలేరు. తనకు పూర్తినమ్మకం వుంది.

సురేష్ ఆమె చెవిలో గొణిగాడు “దేవతా! అయ్ లవ్ యూ.”

ఆమె ఏదో అడగబోయింది. కానీ అతను అడగనీలేదు.

“అంతా తరువాత, ముందు మనం.”

తలుపులు దభాలున తెరచుకున్నయ్. ఇద్దరూ కదలకుండానే! అటువేపు చూశారు.

ఎదురుగ్గా గంగాభవాని.

ఆమె మొహం సిగ్గుతో ఎరుపెక్కింది. ఎదురుగ్గా నగ్నంగావున్న శరీరాలు చీకట్లో! మసగ్గా.

“దేవుడా! ఇదెక్కడి అన్యాయం, మొగుడు లేకుండా.”

ఆమె మాటలు ఠక్కున ఆగిపోయాయి మధ్యలోనే.

“హలో గంగాభవానీగారూ! మీరు ఇంకో అరగంటాగి రండి... టైమ్‌టేబుల్ రడీ చేస్తాను. ఇద్దరూ ఒకేసారి  అనే సిస్టమ్ కాన్సిల్ చేశాను.”

గంగాభవాని గుండె  ఝల్లుమంది “ఓరి దేవుడో మళ్ళీ వచ్చాడు”.

(అయిపోయింది)